ప్రచురణ యోగ్యమైన

భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము

సివిల్ అప్పీలు అధికార పరిధి

సివిల్ అప్పీలు నెంబర్. 1716/2020

(ఎస్.ఎల్.పి.(సి) నెంబర్. 37416-2016 నుండి వెలువడిన)

శ్రీయుతులు జీ టెలీఫిలిమ్స్ లిమిటెడ్ ........ అప్పీలుదారు (లు)

(ప్రస్తుతం జీ ఎంటర్ టెయిన్ మెంట్ ఎంటర్ ప్రైసెస్ లిమిటెడ్ గా పిలువ బడుతున్నది)

మరియు

సురేష్ ప్రొడక్షన్స్ మరియు ఇతరులు ........ ప్రతివాది (లు)

**తీర్పు**

**అశోక్ భూషణ్, న్యాయమూర్తి.**

తేది. 11-03-2016 నాడు , తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు , హైదరాబాద్, వారి యొక్క అప్పీలులో అనుకూలముగా ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకముగా , ప్రతివాది ఈ అప్పీలును దాఖలు చేసినాడు.

2. ఈ అప్పీలును తీర్మానించుటకు క్లుప్తముగా కేసు యొక్క వాస్తవములు:

దావాలో వర్ణించినట్లుగానే కక్షిదారులు సూచించబడుదురు. వాదులు , చలన చిత్రముల నిర్మాణము, పంపిణీ మరియు ప్రదర్శన వ్యాపారములను నిర్వహించుచున్నారు. ప్రతివాది నెం. 4 శ్రీయుతులు ఎన్.ఎస్. ఫిలిమ్స్ , కోరిక మీద , తేదీ. 23-12-1994 రోజున , ప్రతివాది నెం.4 చే ప్రతిపాదించబడిన నలుగురు వ్యక్తులకు , 16 హిందీ చలన చిత్రముల ఉపగ్రహ ప్రసారాలు , తొమ్మిది సంవత్సరముల కాలము వరకు హక్కు కల్గించినారు. ఆరు హక్కుతో కూడిన స్వాధీన పత్రములు అన్ని , తేది. 23-12-1994 నాటివి. వాటి ద్వారా హక్కు కల్గించుట జరిగినది. ప్రతివాది నెం.4 పక్షమున ఉపగ్రహ మరియు దూరదర్శన్ హక్కులను కలిగిస్తూ తేది. 07-10-1994 నాటి హక్కు అప్పగింత

పత్రముగా ఉద్దేశించు కొన్ని పత్రములు మరియు 15-10-1994 తేది. నాటి హక్కు ప్రకటన, డి.సురేశ్ బాబు హక్కు కల్గిస్తునట్లుగా ఆరోపించబడిన వాటి ఆధారంగా , బొంబాయిలో స్మాల్ కాజస్ సూట్ నెం. 281/1995 ద్వారా 3వ ప్రతివాది శ్రీయుతులు. ఆసియా విజన్ , ప్రతివాది నెం.4కు వ్యతిరేకంగా, పైన చెప్పిన 16 చలన చిత్రములకు చెందిన విడుదల ప్రకటన మరియు నిషేదాజ్ఞ పరిహారము (ఇన్ జక్షన్) కోరుతూ, 1995 సం ,,లో స్మాల్ కాజస్ దావా పెండింగులో ఉన్నట్లు వాదికి తెలియ వచ్చినది. నోటరీ చేయబడిన పైన చెప్పిన కల్పిత పత్రముల ఆధారంగా బొంబాయిలో దావా దాఖలు చేయబడినది. పైన పేర్కొన్న వాటి గురించి , శ్రీ డి. రమేష్ బాబు , మొదటి వాది యొక్క డైరెక్టరు , జూబ్లీ హీల్స్ పోలీసు స్టేషనులో దొంగ పత్రముల గూర్చి, పిర్యాది చేసినారు. ప్రతివాది నెం.3 కూడా, ప్రతివాది నెం.4 మరియు వాదులు ముంబైలో పిర్యాదు చేసినారు. చాలా క్రిమినల్ కేసులు , వాది మరియు ప్రతివాదులు నెం.3 మరియు 8 కూడా దాఖలు చేసినారు. ఏమైనప్పటికి ఇతర కక్షిదారులు దాఖలు చేసిన దావా , వారు కోర్టుకు హాజరు కాకపోవడం వలన కొట్టి వేయబడినది, మరియు వివాదము తొలగిపోయినది.

3. వాదులు , తేది. 27-09-2003నాడు చలన చిత్ర సమాచార పత్రికలో పైన చెప్పిన 16 హిందీ చలన చిత్రములకు సంబంధించి బహిరంగ ప్రకటన ఇచ్చినారు. వాదుల నోటీసుకు , తేది. 14-10-2003 నాడు , మొదటి ప్రతి వాది , సమాధానముగా లీగల్ నోటీసు పంపేను. అందులో వారి హక్కు ప్రతివాదన ఏమనగా , ప్రతివాది నెం.2 అయినట్టి శ్రీయుతులు. బి.ఎన్.యు. మరియు కంపెనీ నుండి హక్కు కల్పన పత్రము , తేది. 21-03-1997 ద్వారా వారు ఉపగ్రహము ద్వారా ప్రసారము , పే టి.వి. మరియు కేబుల్ టివి హక్కులను అన్ని పైన చెప్పిన 16 హిందీ చలన చిత్ర హక్కులను99 సంవత్సరముల కాలమునకు పొందియున్నట్లు గాను , మరియు శ్రీయుతులు బి.ఎన్.యు. మరియు కంపెనీ, ప్రతివాది నెం.3 అయిన శ్రీయుతులు ఆసియా విజన్ నుండి , తేది.16-03-1997 నాటి ఒప్పందము ద్వారా చెప్పబడిన అటువంటి హక్కులను పొందియున్నారు. మొదటి ప్రతివాది , వాదులకు పైన చెప్పిన బహిరంగ నోటీసు వెనుకకు తీసుకొనవలసినదిగా కోరుట జరిగినది వాదులు , తేది. 17-10-2003 నాడు మొదటి ప్రతివాది నోటీసులోని విషయములను ఖండిస్తూ వాదులు సమాధానము పంపినారు. షెడ్యూల్ చలన చిత్రములకు సంబంధించి , ప్రతివాదులు నెం.1 నుండి 4లకు ఎటువంటి హక్కు మూలము , ప్రచురణాధికారము హక్కు లేదని ప్రకటన కోరుతూ , మరియు శాశ్వత నిషేదాజ్ఞల డిక్రీని ప్రతివాదులు నెం .1 నుండి 4లకు వ్యతిరేకంగా , జారీ చేయుట కోరుతూ , వాదులు , ప్రధాన న్యాయాధిపతి, సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్ నందు ఒరిజినల్ సూట్ నెం.392/2003 ,ని తేది. 11-11-2003లో దాఖలు చేసినారు.

4. మొదటి ప్రతివాది వ్రాత పూర్వక వాంగ్మూలము దాఖలు చేసినారు. వాదులు నెం.లు 1 ,3, మరియు 4ను ప్రాతినిధ్యం వహిస్తూ డి. సురేశ్ బాబు చెప్పబడిన 16 చలన చిత్రముల యొక్క టివి. దూరదర్శన్. మరియు ప్రపంచ వ్యాప్త ఉపగ్రహ ప్రసార హక్కులను , రూ,, 55,00,000/-ల విలువైన ధరకు తేది. 10-10-1994లో, ప్రతివాది నెం.4. పక్షమున హక్కు కల్గించుట జరిగినది. తేది. 23-12-1994 రోజున కల్గిన హక్కు కల్పించు పత్రములు , దావా - షెడ్యూల్ చలన చిత్రముల హక్కు కోరు ఉద్దేశ్యముతో, సృష్టించబడినవి ఆరోపించబడినది. పైన పేర్కొన్న వాదులు , తేది. 10-10-1994నాటి హక్కు బదలాయింపు ద్వారా, వారి హక్కులను ప్రతివాది నెం.4 పక్షమున హక్కు కల్గించుట జరిగినది. తేది. 23-12-1994 రోజున కల్గిన హక్కు కల్పించు పత్రములు , దావా — షెడ్యూల్ చలన చిత్రములు హక్కు కోరు ఉద్దేశ్యముతో , సృష్టించబడినవి ఆరోపించబడినది. పైన పేర్కొన్న వాదులు , తేది. 10-10-1994 నాటి హక్కు బదలాయి ంపు ద్వారా , వారి హక్కులకు , ప్రతివాది నెం.4కు ఇంతకు ముందే ఇచ్చి ఉండుట జరిగినప్పటికీ. తేది. 17-10-1994నాటి హక్కు కల్పించు పత్రములు క్రింద ప్రతివాది నెం.3నకు హక్కు కల్పించుట మరియు ప్రతివాది నెం.3 తన వంతు తేది.16-03-1997న హక్కు కల్పించు పత్రము ద్వారా ప్రతివాది నెం.2 నకు హక్కు కలిగించుట జరిగినది. మొదటి ప్రతివాది , తేది. 21-03-1997 నాటి హక్కు కల్గించు పత్రము ద్వారా హక్కు పత్రము కొరకు రెండవ ప్రతివాది నుండి హక్కుగా కోరుట జరిగినది. మొదటి ప్రతివాది , తేది. 21-03-1997 సం . నుండి , ఉపగ్రహ ప్రసార హక్కులు, హక్కు పత్రము ద్వారా పొందిన హక్కులను వినియోగించుకుంటున్నట్లు , మరియు దావా షెడ్యూల్ చలన చిత్రములను , ఆగష్టు నెల 1997 సం ,, నుండి ఇంత వరకు , అనేక సందర్భములలో 223 సార్లు ప్రసారము చేసినట్లు , వాదించుట జరిగినది. అర్జీ పత్రములో పేర్కొన్న ఆరోపణలు త్రోసి పుచ్చబడినవి. రెండవ ప్రతివాది , మూడవ ప్రతివాది యొక్క వ్రాత పూర్వక వాంగ్మూలమునే అనుసరించుట జరిగినది. మూడవ ప్రతివాది కూడా వ్రాత పూర్వక వాంగ్మూలము దాఖలు చేసినారు , అది మొదటి ప్రతివాది యొక్క వ్రాత పూర్వక వాంగ్మూలమునే అనుసరించుట జరిగినది. తేది. 31-08-2000లో కొట్టి వేయబడిన , మరియు ప్రతివాదులు 4 నుండి 8చే దాఖలు చేయబడిన దావా నెం. 221 నుండి 225/1995 వరకు గల వాటి గురించిన సూచన కూడా చేయబడినది. మూడవ ప్రతివాది, ఒక విలువైన ప్రతి ఫలమునకు దావా, షెడ్యూల్ లోని 16 చలన చిత్రములను, యదార్ధముగా కొనుగోలు చేసిన వానిగా హక్కును ప్రతిపాదించినారు. నాల్గవ ప్రతివాది పై మూడవ ప్రతివాది దాఖలు చేసిన , శ్రీమతి నళినీ శంకర్ ద్వారా ముంబాయి స్మాల్ కాజస్ సూట్ నెం. 281/1995 ఇందులో ఏమి చెప్పబడినదనగా ముంబాయి స్మాల్ కాజస్ కోర్టులో అధికార పరధి లేనందున అనుసరించవలసిన

అవసరంలేదు. వాదుల వద్ద నుండి తేది. 10-10-1994లో హక్కులు పొందియున్నట్లు , వాదులు 1994కు ముందే చాలా బాగా ఎరిగియున్నారని వాదించిరి.

5. ట్రయల్ కోర్టు ఈ క్రింది 10 వాదాంశములను నిర్ధిష్ట పరచినది :

1) దావా కాల దోషము పట్టిన దైనదా ?

2) ఓ.ఎస్.నెం.లు. 18 నుండి 21/1996లోని డిక్రీ దృష్ట్యా పూర్వమే నిర్ణయించబడిన తీర్పు వలన, దావా నిషిద్ధమైనదా ?

3) షెడ్యూల్ చలన చిత్రముల అతిక్రమణను వాదులు ఒప్పుకొనుట జరిగినదా ?

4) మొదటి ప్రతివాది యొక్క, దావా షెడ్యూల్ చలన చిత్రములపై హక్కు కోరుట వాస్తవమేనా ?

5) వాదులు ఆరోపించినట్లు దావా, లావా దేవీలు, వాస్తవమేనా, అవి చెల్లదగినవా మరియు ప్రతివాదులపై బద్ధత ఉండునా ?

6) వాదుల అభ్యర్ధన మేరకు అభ్యర్ధించినట్లుగా ప్రకటించుటకు వాదులు అర్హులేనా ?

7) వాదుల అభ్యర్ధన మేరకు ప్రార్ధించినట్లుగా శాశ్వత నిషేదాజ్ఞ ఉత్తర్వులు పొందే అర్హత వాదులకు కాలదా ?

8) వారి అభ్యర్ధన మేరకు టేపు మరియు మిగిలినవి స్వాధీన పర్చుకొనుటకు వాదులు అర్హులేనా ?

9) అభ్యర్ధించినట్లుగా, నష్ట పరిహారములకు వాదులు హక్కు కల్గి ఉన్నారా ?

10) అయినచో ఎటువంటి పరిహారమునకు వాదులు అర్హులు ?

6. వాదాంశము నెం.1 మీద ట్రయల్ కోర్టు నిర్ణయించినది ఏమంటే , ఈ చలన చిత్రముల పై మొదటి ప్రతివాది హక్కు కోరిన సంగతి వాది తెలుసుకున్నది. 1995 సంవత్సరములోనే , దావా వేయుటకు వ్యాజ్య కారణము వచ్చియున్నది , మరియు వారు తేది. 10-10-1994కి చెందిన ఒప్పందం విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేయుటకు నిర్ణయించుకొనిరి. ఎనిమిది సంవత్సరముల దీర్ఘకాలము, వారి హక్కుల విషయమై మౌనము వహించిరి. అందుచేత , ఈ వ్యాజ్యములో హక్కు కోరుట అనునది ఎటువంటి అవకాశము లేనంతగా కాల దోషము పట్టియున్నదని, ట్రయల్ కోర్టు నిర్ణయించినది.

7. వాదాంశము నెం.2. మీద , ట్రయల్ కోర్టు , వ్యాజ్యము ఇంతకు ముందే ప్రకటించబడిన నిర్ణయము అను సిద్ధాంతము వలన నిషేధింపబడలేదని నిర్ణయించినది. వాదాంశములు 4 నుండి 9 వరకు , వాదులకు అనుకూలముగా నిర్ణయించిరి , మరియు వాదుల యొక్క దావా షెడ్యూల్ చలన చిత్రములపై హక్కు నిరూపించబడినదని , నిర్ణయించినది తేది. 23-12-1994 నాటి ఒప్పందము నిరూపితమైనదిగా నిర్ణయించబడినది , ఆ విధంగా కాకుండా , తేది. 10-10-1994 నాటి హక్కు

దాఖలాను నిరూపించుకొనుటలో ప్రతివాదులు విఫలమైనారు. పదహారు చలన చిత్రములను సంబంధించి నాల్గవ ప్రతివాది మరియు మూడవ ప్రతివాది మధ్య జరిగినట్లు ఆరోపించబడిన లావాదేవీలు, నిరూపితము కాలేదని నిర్ణయించబడినది , ఏది ఏమైనా , వ్యాజ్యము , కాలము దోషము పట్టినదను నిషేధముపై , వాదాంశము నెం.1 పై నివేదిక దృష్ట్యా , తేది. 09-03-2011 నాటి తన తీర్పు ద్వారా ట్రయల్ కోర్టు వ్యాజ్యమును కొట్టివేసినది.

8. ట్రయల్ కోర్టు తీర్పుపై నష్టపడిన వాదులు హైకోర్టులో అప్పీలు దాఖలు చేయగా అటువంటి సవాలు చేయబడిన అప్పీలు 11-03-2016 తీర్పు ద్వారా అనుకూలముగా తీర్మానించబడినది.అప్పీలులో నిర్ధారించుటకు ఒకే ఒక్క అంశమును హైకోర్టు తన తీర్పులో గుర్తించినది :

" ట్రయల్ కోర్టు నిశ్చయించి ప్రకటించిన వ్యాజ్యము కాల దోషము పట్టినదనుట వాస్తవముగా మరియు న్యాయ పూర్వకముగా సరియైన దేనా ? " కక్షిదారుల న్యాయవాదుల నివేదనలు – పరిగణించిన పిదప , హైకోర్టు, వాదులు దాఖలు చేసిన వ్యాజ్యము కాల దోషము పట్టలేదని నిర్ణయించినది.

9. హైకోర్టు నిర్ణయించిన దేమంటే , 1995 సంవత్సరములో ప్రతివాదులు 1 మరియు 2 , ప్రవేశము లేనందున వాదులు వారిపై చర్య తీసుకొను ప్రశ్న ఉండదు. ప్రతివాది నెం.1 తేదీ.14-10-2003లో నోటీసు ఇచ్చినప్పుడు, తొలి సారిగా, వాదులకు వ్యాజ్య కారణము వచ్చినదని నిర్ణయించినది , మరియు వెనువెంటనే ఆ పిమ్మట వ్యాజ్యము దాఖలు చేయుట వలన , అది కాల పరిమితిలోనే జరిగినది. హైకోర్టు అప్పీలును అనుకూలముగా తీర్మానించి , వాదులకు అనుకూలముగా డిక్రీ ఇచ్చినది. మొదటి ప్రతివాది హైకోర్టు తీర్పుపై బాధపడి నందున, ఈ అప్పీలుకు వచ్చినారు.

10. అప్పీలు దారుల విజ్ఞుడైన న్యాయవాది శ్రీధర్ పోతరాజు , గారి విన్నపము ఏమంటే వాదులు షెడ్యూలు 16 చలన చిత్రముల యొక్క అధికారములో హక్కుల ఉల్లంఘన జరిగిన విషయము 1995 సంవత్సరములోనే వారికి తెలియునని చెప్పెను. మరియు విన్నవించినది ఏమనగా , మూడవ ప్రతివాది , హక్కు ప్రకటన మరియు నాల్గవ ప్రతివాది వ్యతిరేకంగా కోర్టులు నేషేధాజ్ఞ కోరుతూ ముంబైలో ఎస్.సి. సూట్ నెం. 281/1995 దాఖలు చేసినారని , అక్కడే తేదిలు. 10-10-1994 మరియు 17-10-1994 ఒప్పందముల యొక్క ప్రస్తావన జరిగినదని తెలిపిరి. ప్రస్తుత వ్యాజ్యములో సాక్షిగా ఉన్నట్టి పి.డబ్యూ.1, డి. సురేశ్ బాబు ముంబాయి కోర్టులో వ్యాజ్యము దాఖలైన విషయము తెలుసునని

అంగీకరించినారు. ఇంకా అదనంగా ఏమి విన్నవించారంటే , సిటి సివిల్ కోర్టు , హైదరాబాదులో ప్రతివాదులు నెం.లు.4 నుండి 8 , హక్కు ప్రకటన మరియు కోర్టు నిషేధాజ్ఞలు వాది నెం.1 మరియు ప్రతివాదులు నెం.లు 3 మరియు 4లకు భిన్నంగా కోరుతూ ఒ.ఎస్.నెం.221/1995 నుండి 225/1995లను దాఖలు చేసినారు , తదుపరి కాలంలో అవి కొట్టి వేయబడినవని తెలిపిరి. వాదులు నెం.1 నుండి 4 , మూడు చలన చిత్రాల అధికారములో , ప్రతివాదులు నెం. 3 ,4 మరియు 8లకు వ్యతిరేకంగా, ప్రధాన న్యాయాధిపతి , సిటి సివిల్ కోర్టులో ఒ.ఎస్.నెం. 16/1996ను కూడా దాఖలు చేసినారు. పైన చెప్పిన వాస్తవములు స్పష్టముగా తెలియ చెప్పే దేమనగా, వారికి, వారి హక్కు అతిక్రమణ జరిగిన విషయం వారి పూర్తిగా తెలిసి ఉన్నది , కాల పరిమితి లోపల వ్యాజ్యము దాఖలు చేసి ఉండవల్సినది. అతని వినతి ఏమనగా ఇండియన్ లిమిటేషన్ ఎక్టు నందలి , ఆర్టికల్ 58 యొక్క నిబంధన ప్రకారము తొలిసారి వ్యాజ్య కారణము తలెత్తిన తేది నుండి మూడు సంవత్సరముల లోపల వ్యాజ్యము దాఖలు చేయవచ్చును. ఆయన ఇంకా ఏమి విన్నవించినారంటే అనేక వ్యాజ్యములలో , ప్రతివాది హక్కుగా కోరు విషయము తెల్సియుండియు , అట్టి ప్రతివాదుల హక్కుల డిమాండుకు వ్యతిరేకంగా ఎటువంటి చర్య చేపట్టకుండా ఉండనందున , వ్యాజ్యమును , అంగీకార సిద్ధాంతము రీత్యా, కొట్టి వేయవలసి ఉన్నది.

11. ప్రతివాదుల తరపు విజ్ఞుడైన న్యాయవాది , శ్రీ టి. రఘురామ్ అప్పీలు దారుల విన్నపములను ఖండిస్తూ, చేసిన వాదన ఏమనగా , హైకోర్టు , రికార్డులో ఉన్న సాక్ష్యాధారములను పరిగణిస్తూ , వ్యాజ్యము కాల దోషము పట్టినది కాదని , సరిగానే ముగింపు పలికినది. ప్రతివాదులు వేసిన వ్యాజ్యములు తేది. 10-10-1994 మరియు 17-10-1994 వారి వాదనకు పునాదులు వంటివి. ఆరోపించబడిన హక్కు ఒప్పగింతలు , వ్యాజ్యములో నిరూపించబడలేదని ట్రయల్ కోర్టు స్వయంగా తీర్మానించినది, కాగా 1995 సంవత్సరములో వాదులకు , వ్యాజ్యము దాఖలు చేయుటకు ఎటువంటి వ్యాజ్య కారణము లేదని , నివేది ంచినారు. 4వ ప్రతివాది పక్షముగా వాది యొక్క తేది. 23-12-1994 నాటి హక్కు అప్పగింత నిరూపితమైనది, దాని ద్వారా ప్రతివాదులు సంఖ్య 5 నుండి 9లకు, వాది ప్రసార హక్కులను , తొమ్మిది సంవత్సరముల కాలమునకు హక్కు అప్పిగింత చేసినట్లు , వాదించినారు చెప్పబడిన ఆ కాలములో , చలన చిత్రముల ప్రసారము విషయంలో వాదికి ఎటువంటి సంబంధము లేదు. నివేదించబడినది ఏమనగా , వాదులకు వ్యాజ్య కారణము , వారు చలన చిత్ర సమాచార పత్రికలో వారు నోటీసు ప్రచురించినప్పుడే వారికి వ్యాజ్యమునకు హక్కు కలిగినది , దానికి తేది. 27-09-2003 నాడు సమాధానము ఇవ్వబడినది పైన చెప్పిన 16 చలన చిత్రములపై హక్కులు కోరుతూ , ప్రతివాది నెం.4 నుండి తేది. 14-10-2003 నాటి సమాధానము అందుకున్నప్పుడే , వ్యాజ్య

కారణము ఏర్పడినట్లు , నివేదించబడినది. వాది యొక్క వ్యాజ్యము కాలపరిమితిలోనే , ఉన్నదని విన్నవించిరి. మరియు హైకోర్టు సరియైన నిర్ణయము చేసినది.

12. మేము కక్షిదారుల విజ్ఞ న్యాయవాదుల వాదనలు వినినాము మరియు సాక్ష్యాధారాలను పరిశీలించినాము.

13. వాది యొక్క కేసులో ప్రతివాది నెం.4 కోరినట్లుగా , తేది. 23-12-1994 నాటి వారి ఆరు హక్కు అప్పగింత పత్రముల ద్వారా 16 షెడ్యూల్ చలన చిత్రముల , ప్రసార హక్కులకు తొమ్మిది సంవత్సరముల కాలమునకు, ప్రతివాదులు నెం.5 నుండి 8 పక్షముగా , ఇచ్చినాడని పేర్కొన్నెను. వారి యొక్క తీర్పులో ట్రయల్ కోర్టు వారు , వ్యాజ్య అంశములు నెం.లు 4 నుండి 9 వరకు వాటిని పరిగణనలోనికి తీసుకుంటూ తేది. 23-12-1994 నాటి హక్కు అప్పగింత పత్రమును ప్రత్యేకంగా విచారణలోనికి తీసుకొనుట జరిగినది. వ్యాజ్య అంశములు నెం.లు 4 నుండి 9 వరకు , మరియు ప్రత్యేకముగా, ప్రతివాది నెం.4 సూచనపై , ప్రతివాదులు నెం.లు 5నుండి 8లకు తేది. 23-12-1994 హక్కు అప్పగింత పత్రమునకు ప్రత్యుత్తరము నిస్తూ , ట్రయల్ కోర్టు ఈ క్రింది పరిశీలనలు రికార్డు చేసినారు :

> "వాదుల సంస్థ మాత్రమే షెడ్యూలు చలన చిత్రములకు అసలు కాపీరైట్ దారులను వాస్తవము నిర్వివాదాంశము. డి.డబ్ల్యూ.1 కూడా దానిని ఒప్పుకొనుట జరిగినది. వాదుల యొక్క వ్యాజ్యము ఏమనగా , శ్రీ డి. రామానాయుడు , వాది సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తూ , ప్రతివాది నెం. 4తో హక్కు అప్పగించు ఒప్పందమును చేసికొనెను మరియు వ్యాజ్య షెడ్యూలు చలన చిత్రముల, ఉపగ్రహ మరియు ప్రసార హక్కులను, 23-12-1994 నుండి తొమ్మిది సంవత్సరముల కాలము కొరకు ప్రతివాదులు నెం.5 నుండి 8 అనువారికి అనగా , ప్రతివాది నెం.4 వలన నియమితులు కాబడిన వారికి వాది ఇచ్చినారు. మరియు వారి నుండి ఒప్పంద విలువను ప్రతివాది నెం.4 నుండి, వాది పొందినట్లు మరియు అట్టి హక్కు అప్పగింతను మరియు ధరను పొందినట్లు తేది. 23-12-1994 నాటి ఉత్తరం ద్వారా పొందినట్లు తెలియచేసినట్లు గాను , వాది యొక్క వ్యాజ్యము. ఎక్స్.బిట్స్ ఎ-7 నుండి ఎ-12 వరకు వున్నవి, ప్రతివాదులు నెం.5 నుండి 8 వరకు ఉన్నవారికి హక్కు అప్పగింతకు చెందినవి. వ్రాత పూర్వకమైన వాంగ్మూలము దాఖలు చేయుట ద్వారా , వ్యాజ్యమును

సవాలు చేయుటకు ప్రతివాదులు నెం.లు. 4 ,5,6, మరియు 8లు వారు తమ న్యాయవాదుల ద్వారా కోర్టు ముందు హాజరై కూడా కోరుకొనలేదు. వాది కొరకు మరియు మొదటి వాది కొరకు పరిక్షించిన సాక్ష్యులను, క్రాస్ – ఎక్జామినేషన్ కూడా వారు చేయలేదు , వారు ఎటువంటి సాక్ష్యములను కోర్టు ముందుకు తేలేదు అందుచేత వాస్తవంగా, వారు వాదుల యొక్క హక్కు ప్రతి పాదనలలో విభేదించుట లేదని అంగీకరించవలసి ఉన్నది. కోర్టు ముందు పి.డబ్యూ–1 ను పరీక్షించుట ద్వారా , ఎక్స్.బిట్స్ ఎ–7 నుండి ఎ–12 లను ప్రవేశపెట్టుట ద్వారా , నాల్గవ ప్రతివాదిలో వారి చేసుకున్న హక్కు అప్పగింత ఒప్పందమునకు చెందిన వాది హక్కులను స్థిరపరచు కొనగలరు. మరియు వ్యాజ్య షెడ్యూలు చలన చిత్రముల మీద అప్పగింత హక్కులు , మరియు వ్యాజ్యము దాఖలు చేయు తేదికి ముందు హక్కు అప్పగింత కాలహరణము అనగా చెల్లిపోయిన కాలము కూడా ఇమిడి ఉండును.

14. తొమ్మిది సంవత్సరముల కాలము కొరకు , ప్రతివాది నెం.4 యొక్క కోరికపై , వాదులు వారి హక్కులను ప్రతివాదులు నెం. 5నుండి 8లకు ఇచ్చి వేసియుండి , వారి ఉపగ్రహ ప్రసార హక్కులు కోల్పోయి, వారు పైన చెప్పిన తొమ్మిది సంవత్సరముల కాలములో, ఎటువంటి ప్రసార హక్కులను కోరి ఉండవలసినది కాదు. ప్రతివాదులు నెం. 4 మరియు 3 యొక్క పరస్పర వివాదము , ముంబాయి కోర్టులో వ్యాజ్యము దాఖలు మొదలైనది వారికోసమే ప్రసార హక్కులు కోరుతూ వ్యాజ్య దాఖలును ఏవిధంగాను వ్యాజ్య కారణమై ఉండరాదు. మీద మిక్కిలి , 1995 సంవత్సరములోనే ప్రతివాది నెం.3 దాఖలు చేసిన వ్యాజ్యము త్రిప్పి పంప బడినప్పుడు , ప్రతివాది నెం.3 మరియు 4 మధ్య వివాదము ముగిసినట్లుగా ప్రతివాది 3 యొక్క కేసు వెల్లడి చేయుచున్నది. ఆరోపించబడిన తేది. 10–10–1994 నాటి హక్కు అప్పగింతకు సంబంధించి 1995 సంవత్సరములోనే, డి. సురేష్ బాబు పోలీసు ఫిర్యాదు దాఖలు చేసినప్పటికి, ఆ తర్వాత డి. సురేష్ బాబు ఎటువంటి చర్యలు చెప్పట్ట లేదని , అప్పీలు దారుల తరపున న్యాయవాది పేర్కొనుట జరిగినది. డి. సురేష్ బాబు యొక్క , ప్రతివాది నెం.4 పక్షమున తేది.10–10–1994 హక్కు అప్పగింత మరియు ప్రతివాదులు 4 మరియు 3ల యొక్క తేది. 17–10–1994 హక్కు అప్పగింత నిరూపితము కాలేదను వారి పరిశీలనను , ట్రయల్ కోర్టు వారి యొక్క తీర్పులో తెలిపినారు. ట్రయల్ కోర్టు వారు స్వయంగా , వారి పరిశీలనలోని పేరా 10 ( iv) ను ఈ క్రింది ఫలితములో త్రిప్పి పంపినది :

“10 (iv) ఇటువంటి పరిస్థితులలో , హక్కు అప్పగింత దస్తావేజు , తేది.10–10–1994కి చెందిన దానిపై ఆధారపడుతున్న ప్రతివాదుల, కర్తవ్య బద్ధత ఏమనగా, నాల్గవ ప్రతివాది 3 , వ్యాజ్య షెడ్యూల్ చలన చిత్రములపై ఉపగ్రహ ప్రసార హక్కులు మరియు ఇతర హక్కులను కలుగ చేస్తూ అట్టి దస్తావేజు

పి.డబ్ల్యూ–1 బదిలీ చేసినట్లు నిరూపించుట , అటువంటి సాక్ష్యము రికార్డులో ఏది ప్రవేశ పెట్టబడలేదు. అసలైనది గాని లేక ప్రామాణికమైన వాటి నకలు గాని పత్రములు కోర్టు ముందు ప్రవేశ పెట్టబడలేదు. తదుపరిగా, ఈ చలన చిత్రములకు సంబంధించి నాల్గవ ప్రతివాది మరియు మూడవ ప్రతివాది మధ్య ఆరోపించబడిన లావా దేవీలను గురించి పత్రములను కూడా కోర్టు సమక్షములో ప్రవేశ పెట్టబడలేదు. ప్రతివాది నెం. 3 మరియు 4 ఒకరి నుండి మరొకరికి , వ్యాజ్య షెడ్యూల్ చలన చిత్రముల ఉపగ్రహ ప్రసార హక్కులు బదిలీకి సంబంధించిన ఎటువంటి సాక్ష్యము రికార్డులోనికి , వారి హక్కు స్థిర – పరచుటకు, సవాలు చేస్తున్న ప్రతివాదులు, తీసుకు రాలేదు."

15. తేది. 23–12–1994 నాటి , ప్రతివాది నెం. 4 కోరిక పై ప్రతివాదులు నెం. 5 నుండి 8 వరకు గలవారి పక్షములో 9 సంవత్సరము కాలమునకు, చెప్పబడిన షెడ్యూలు చలన చిత్రములు అనగా టి.వి. ప్రసార హక్కులకు సంబంధించిన ప్రతివాదుల హక్కు అప్పగింత , కేసును స్వీకరిస్తూ ట్రయల్ కోర్టు వారు తమ తీర్పు ద్వారా వ్యాజ్యమును కొట్టి వేయుట జరిగినది . వాదుల యొక్క , షెడ్యూలు చలన చిత్రములపై, తేది. 22–12–2003 తదుపరి మాత్రమే హక్కు కోరినారు. వారు వారి హక్కును వదులుకొని ప్రతివాదులు నెం.4 మరియు 3ల లేక ఇతరుల మధ్య పరస్పరం ఎటువంటి వివాదం వలన గాని, వారి హక్కునకు ఎటువంటి వాస్తవ నష్టము లేదు విలువైన ప్రతి ఫలము మీద ప్రతివాది నెం.4 యొక్క కోరికపై ప్రతివాదులు నెం.లు 5నుండి 8లను ఇవ్వబడిన 16 చలన చిత్రముల , టి.వి. ప్రసార హక్కుల, 9 సంవత్సరముల కాలము ముగిసిన తరువాత పైన చెప్పిన 16 చిత్రములను టివి ప్రసార హక్కులను, తేది. 22–12–2003 నాడు వాదులు మరలా ప్రతివాదులు నెం.5 నుండి 8 అనువారికి ప్రతివాది నెం.4 యొక్క అభ్యర్ధన మేరకు తిరిగి ఇచ్చుటకు వాదులు హక్కును కలిగియున్నారు.

16. ఇవ్వబడిన 16 చలన చిత్రముల మీద మొదటి ప్రతివాది హక్కు కోరుచున్న విషయము ఎప్పుడు తెలిసినది , అప్పుడే వాదికి 1995 సం .లో సందర్భ కారణము ఏర్పడినట్లు , మొదటి వ్యాజ్య అంశము మీద చర్చ జరుగు సందర్భంలో ట్రయల్ కోర్టు గుర్తించినది , మరియు , తేది. 10–10–1994నాటి ఒప్పందము సంబంధించి వాది 2003 సంవత్సరములో వ్యాజ్యము వేయుటకు ఎన్నుకున్నారు. ట్రయల్ కోర్టు ఇంకనూ ఏమని తీర్మానించిందంటే , వాదులు ఎనిమిది సంవత్సరముల దీర్ఘకాలము పాటు వారి హక్కులపై కాలయాపన చేసినారని , అందువలన వ్యాజ్యము కాలదోషము పట్టినది. స్మాల్ కాజస్ కోర్టు ముంబైలో , 1995 సంవత్సరములో , ప్రతివాది నెం.3 , ప్రతివాది నెం.4 పై వ్యాజ్యము దాఖలు చేయగా , అక్కడ తేదీ.లు. 10–10–1994 మరియు 17–10–1994 నాటి హక్కు అప్పగింతలు సూచించబడినవో , అవి 1995 , సంవత్సరములోనే ప్రతివాది నెం.3 యొక్క హక్కు కోరుట స్మాల్ కాజస్ కోర్టును పరిగణించుటకు అధికారిక పరిధిలో లేనందు వలన అది కొట్టి వేయబడినది.

17. భంగము జరుగుటకు ఎప్పుడు స్పష్టమైన , మరియు సందిగ్ధము కాని నష్టము హక్కు విషయములో సంభవించినచో, వాదికి వ్యాజ్యము దాఖలు చేయుటకు వ్యాజ్యకారణము కలుగును. తేది. 23-12-1994 నాటి హక్కు అప్పగింత పత్రము ద్వారా , వాది ఎప్పుడైతే వాది హక్కును 9 సంవత్సరముల వ్యవధి కొరకు ఇంతకు ముందే హక్కు స్వాధీనము చేసియుండగా , పైన పేర్కొన్న 9 సంవత్సరముల కాలములో , వ్యాజ్య కారణము ఉండదు. తేది. 23-12-1994లో వాదులు వారి , చలన చిత్ర టి.వి. ప్రసార హక్కు ఎప్పుడో వదలుకుని ఉండగా , 1995 సంవత్సరములో , వారి హక్కునకు ఎటువంటి నష్టభయము ఉండదు. డయాసింగ్ ( మృతుడు) బై ఎల్.ఆర్.ఎస్. మరియు ఇతరులు, (2010) 2 ఎస్.సి.సి. , 1994 , కేసులో ఎప్పుడైతే వాది యొక్క హక్కు భంగమునకు స్పష్టమైన మరియు అసందిగ్ధమైన నష్టమున్నప్పుడు, వ్యాజ్యము చేయు హక్కు ప్రాప్తించును అని ఈ కోర్టు నిర్ధారించినది. పేరాలు 14 మరియు 15లలో ఈ క్రింది విధముగా సూచించిరి.

"14 . వ్యాజ్యములో నొక్కి చెప్పబడిన హక్కు ప్రాప్తము కలుగు వరకు , మరియు దాని ఉల్లంఘన , ఏ ప్రతివాది పై వ్యాజ్యము దాఖలైనదో, వారి వలన కనీసం అసంధిగ్ధమైన హక్కు నష్టం వాటిల్లనంత వరకు వ్యాజ్యమునకు హక్కు ఉండబోదని , కాల పరిమితిలోనే వ్యాజ్యము దాఖలైనదను వారి వాదనను బల పర్చుకుంటూ, మా ముందు హాజరైన సీనియర్ వకీలు, తెలిపినారు. సీనియర్ న్యాయవాది ఈ వాదనకు దన్నుగా, ప్రైవీ కౌన్సిల్ యొక్క బోలో మరియు కొక్లాన్, ఎ.ఐ.ఆర్. 1930 పి.సి. 270లోని తీర్పుపై దృఢంగా ఆధార పడినారు ఈ తీర్పులో , ప్రైవీ కౌన్సిల్ న్యాయ మూర్తులు ఈ క్రింది విధంగా పరిశీలించినారు: (ఐఏ పి. 331)

"…. వ్యాజ్యములో నొక్కి చెప్పబడిన హక్కు ప్రాప్తించు వరకు , మరియు దాని ఉల్లంఘన, లేక కనీసం , వ్యాజ్యము ఎవరిపై వేయబడినాదో అట్టి ప్రతివాది వలన అట్టి హక్కునకు స్పష్టమైన రూఢియైన భంగము కలుగు వరకు, "వ్యాజ్యమునకు హక్కు" ఉండజాలదు."

15. సి. మొహమ్మద్ యూనస్ మరియు సయ్యదున్నిసా , ఎ.ఐ.ఆర్.1961 ఎస్.సి. 808 , తీర్పు నందు ఇదే అభిప్రాయము పునరుద్ఘాటించినారు. అందులో ఈ కోర్టు తీర్మానము : (ఎ.ఐ.ఆర్. పి. 810 , పేరా 7)లో చూపబడినది.

"7…. ఆర్టికల్ 120 నిర్ధేశించిన ఆరు సంవత్సరముల కాలము, వ్యాజ్యము వేయు హక్కు ప్రాప్తించిన తేది నుండి లెక్కించవలెను. మరియు వ్యాజ్యములో నొక్కి చెప్పబడిన హక్కు ప్రాప్తించు వరకు మరియు దాని ఉల్లంఘన లేక కనీసం అట్టి హక్కునకు స్పష్టమైన రూఢియైన ప్రమాదము కలుగు వరకు వ్యాజ్యమునకు హక్కు ఉండదు. అందువలన రెవెన్యూ రికార్డులలో కేవలం ప్రతి కూలముగా నమోదు చేసిన మాత్రాన, అది వ్యాజ్య కారణము కాబోదు. "

చట్టంలోని ఆర్టికల్ 58 యొక్క ఉద్దేశ్యముల వ్యాజ్యములో నొక్కి చెప్పబడిన హక్కు ఉల్లంఘన లేక , కనీసం ప్రస్తుతమైన మరియు స్పష్టమైన అట్టి హక్కునకు ఉల్లంఘన బెదిరింపు ఉన్నపుడు మాత్రమే , వ్యాజ్య కారణము లభించును. అందువలన , రెవెన్యూ రికార్డులలో కేవలం , ప్రతికూలమైన పద్దు యొక్క ఉనికి ఉన్నంత మాత్రాన , వ్యాజ్య కారణమును ఇవ్వజాలదని సి. మొహమ్మద్ యూనిస్ నందు నిర్ణయించబడినది.

18. రికార్డులోని వాదనలు , ప్రస్తుత కేసు యొక్క వాస్తవములు దృష్ట్యా , వాది యొక్క వ్యాజ్యము , కాలపరిమితిలో దాఖలైనది హైకోర్టు వాస్తవముల మరియు వాదనల యొక్క సరియైన మదింపు ఆధారంగా వ్యాజ్యము కాలపరిమితిలోనే ఉన్నదని తీర్మానించేనని మా అభిప్రాయము. ఈ అప్పీలులో ఎటువంటి విశిష్టత మాకు కనుపించలేదు. అప్పీలు కొట్టి వేయబడినది.

...........న్యాయమూర్తి
(అశోక్ భూషన్)

...........న్యాయమూర్తి
(నవీన్ సిన్హా )

న్యూఢిల్లీ,
ఫిబ్రవరి 25, 2020.

గమనిక : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.